# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 316 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.12.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు.





**ములుగు నివాస్ న్యూస్ మార్చ్ 11**

మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిర్చి పౌడర్ బాగా ఫేమస్ కావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రం లో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు.

మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర

టి.ఎస్. ఎస్.పి శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారు అని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని ఆమె తెలిపారు. గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో పర్యటించాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ గ్రామంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కోటి 50 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్న గ్రామమైనప్పటికి అభివృద్ధి చేయాలని పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి ఆదాయం రావాలని సంకల్పంతో ఈ గ్రామం అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ తయారవుతున్న చిల్లీ, పసుపు, మసాలా యూనిట్ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. హైదరాబాదులో మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గవర్నర్ తీసుకున్న ఏడు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్న ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పాటుపడే సంస్థలకు రాష్ట్రవ్యాప్తంగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏ డి సి మేజర్ అమన్ కుండు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు జూనియర్ లెక్చరర్లకు నియామక పత్రాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11**

తెలంగాణలో ఎన్నికల కోడ్ ముగియడంతో ఉద్యోగ నియామకాల ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. రాష్ట్రంలో కొత్తగా ఎంపికైన 1,286 మంది జూనియర్ లెక్చరర్లకు రేపు(బుధవారం) సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్నట్లు సమాచారం. నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఎక్కడ నిర్వహిస్తారనే వివరాలు తెలియాల్సి ఉంది.

# రేపటి(మార్చి12) నుంచే అసెంబ్లీ 17న లేదా 19న బడ్జెట్.


**తొలిరోజు ఉభయ గవర్నర్ స్పీచ్**

**14న హెూలీ హాలిడే.. 17న లేదా 19న బడ్జెట్?**

**సభ ముందుకు రానున్న 42% బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11**

హైదరాబాద్, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి మొదలుకానున్నాయి. 2025–26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్తో పాటు కీలక బిల్లు లను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సభ ఆమోదం తీసుకోనున్నారు. ఈ నెల 12న తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి.. గవర్నర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగంపై మరుసటిరోజు ధన్యవాద తీర్మానం ఉంటుంది. 14న హెూలీ కావడంతో సభ జరగదు. ఒకవేళ ధన్యవాద తీర్మానం చర్చ కౌన్సిల్లో పూర్తికాకపోతే 15న కూడా దానిపై చర్చించే చాన్స్ ఉంది. 17న ఎస్సీ వర్గీకరణ బిల్లుపై, 18న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై అసెంబ్లీలో చర్చించి ఆమోదం తీసుకుంటారని సమాచారం. ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత పద్దులపై చర్చించనున్నారు. నెలఖారు వరకు బడ్జెట్ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. ఒకవేళ రాష్ట్ర బడ్జెట్ను 17న పెడితే.. చివరలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు పెట్టే అవకాశం ఉంటుంది. బీఏసీ సమావేశంలో చర్చించిన




తరువాత సభ నిర్వహించే రోజులపై పూర్తి క్లారిటీ రానుంది.

బీసీ, ఎస్సీ ఎజెండాతో ప్రభుత్వం..ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు

బడ్జెట్ సమావేశాలు ఈసారి గరం గరంగా సాగనున్నట్లు తెలుస్తున్నది. మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సభకు హాజరవుతానని సంకేతాలు పంపించారు. దీంతో మొత్తం బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు రోజూ ఆయన వస్తారా లేక ఒకటి, రెండు రోజులు మాత్రమే వస్తారా? అనేదానిపై క్లారిటీ లేదు. ప్రతిష్టాత్మకమైన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులతో పాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో సభలో వ్యవహరించనున్నట్లు తెలుస్తున్నది. ఇందుకోసం గత ప్రభుత్వం పదేండ్లలో బీసీలు, ఎస్సీలకు ఏం చేసిందనే దానిపై బీఆర్ఎస్ను


(మిగతా 4 లో)


# మేడారంలో మొక్కులు తీర్చుకున్న తెలంగాణ రాష్ట్రగవర్నర్ విష్ణు దేవ వర్మ





**ములుగు జిల్లా నివాస్ న్యూస్ మార్చి 11**

మంగళవారం శ్రీ సమ్మక్క – సారలమ్మ ములుగు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మేడారం సమ్మక్క – సారలమ్మ కు మొక్కులు, నిలువెత్తు బంగారం సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారు, మంత్రి సీతక్క, శ్రీ సమ్మక్క సారలమ్మ ల ప్రాశస్త్యం గురించీ గవర్నర్ కీ వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి, గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని, గ్రామం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్ల నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కొసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. అయన వెంట

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్, దివాకర టిఎస్, ఏటూరు నాగారం, ఐటీడీఏ పి. ఓ. చిత్ర మిశ్రా, ఎస్.పి శబరి అన్ష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ తదితరులున్నారు.

# శబరిమల అయ్యప్ప ఆలయ దర్శన మార్గంలో మార్పు



నివాస్ న్యూస్ ప్రతినిధి

శబరిమల అయ్యప్ప ఆలయంలో స్వామి దర్శనానికి సంబంధించి పలు మార్పులు చేసినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. మెట్లను ఎక్కిన వెంటనే ప్రస్తుతం భక్తులను ఒక వంతెన మీదికి మళ్లించి తర్వాత స్వామి దర్శానానికి అనుమతిస్తున్నారు. అయితే ప్రస్తుతం 18 పవిత్ర మెట్లను అధిరోహించిన వెంటనే భక్తులు నేరుగా స్వామిని దర్శించుకునేలా మార్పులు చేయాలని నిర్ణయించారు. ఈ కొత్త పద్ధతిని ఈ నెల 15 నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

# ఏసీబీ వలలో ఖమ్మం ఎక్సైజ్ సూపరింటెండెంట్...



ఖమ్మం జిల్లా :-నివాస్ న్యూస్ ప్రతినిధి:

1500 రూ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సినియర్ అసిస్టెంట్ ఏసీబీ వలలో ఖమ్మం ఎక్సైజ్ సూపరింటెండెంట్ఏసీబీ వలలో ఖమ్మం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భూక్యా సోమ్లా లైసెన్స్ జీరాక్స్ కాపీ ఇచ్చేందుకు రూ 1500 లంచం తీసుకుంటు ఉండగా పట్టుకున్న ఏసీబీ డి ఎస్ పి వై. రమేష్ ఖమ్మం జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికాడు సీనియర్ అసిస్టెంట్ భూక్య సోమ్లా నాయక్. బార్ లైసెన్సుకి చెందిన జిరాక్స్ కాఫీ కోసం జిల్లా ఎక్సైజ్ ఆఫీస్ లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ భూక్య సోమ్లా నాయక్ రూ. 1500 డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నారు ఏసీబీ డీఎస్పీ రమేష్. బాధితుడి ఫిర్యాదు మేరకు ముందస్తు ప్లాన్ ప్రకారం ఎక్సైజ్ కార్యాలయంలో సోమ్లా నాయక్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. సోమ్లా నాయక్ ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. 2025లో ఇప్పటివరకు 6 కేసులు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అధికారులు ఎవరైనా డబ్బులు అడుగుతే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాల్సిందిగా ఏసీపీ డీఎస్పీ రమేష్ కోరారు....

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మక్తల్ మండలంలోని గడ్డంపల్లి గ్రామంలో రైతు వేదిక దగ్గర నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి , మక్తల్ నియోజకవర్గం విద్య/ వైద్యానికి వెనుకబడిన ప్రాంతం ఇక్కడి ప్రజలు చాలా బీదరికానికి చెందినవారు , నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు నిరంతరం శ్రమిస్తూ నేడు ఎమ్మెల్యే సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో మక్తల్ మండలం గడ్డంపల్లి అనుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, గౌరవ శాసనసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో మక్తల్ మండలంలోని పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, దాదాపుగా 135మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా75 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, ఎమ్మెల్యే గారు ప్రసంగిస్తూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడంలో తన వంతుగా సహకారాన్ని అందిస్తానని , ప్రతి ఒక్కరూ ఇట్టి ఉచిత వైద్య క్యాంప్ లను సద్వినియోగం పరుచుకోవాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది, సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే మాటతో కంటి చూపు లోపం ఉన్నవారికి వయోవృద్ధులైనటువంటి వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ కంటి ఆపరేషన్ తో పాటు ఉచితంగా మందులు, అద్దాలను అందించడం జరుగుతుందని ఈ సందర్భంలో తెలపడం జరిగింది, ఇట్టి క్యాంపును ఏర్పాటు చేసి విజయవంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి సేవా సమితి బృందాన్ని అభినందించడం జరిగింది, అదేవిధంగా క్యాంప్ కు సహకరించిన రామ్ రెడ్డి లయన్స్ వైద్య నిపుణులు శ్రీనివాస్ రెడ్డి, పద్మ , సత్యంగౌడ్, విజయ్ ఏ ఈ ఓ , పోలీస్ శాఖ , లింగప్ప పంచాయతీ సెక్రెటరీ , పంచాయతీ వర్కర్స్ గడ్డంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందించడం జరిగింది, ఇట్టి క్యాంప్ లో పాల్గొన్న నాయకులు గడ్డంపల్లి హనుమంతు, లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, గణేష్ కుమార్, రమేష్ ,రామాంజనేయులు, కురుమారెడ్డి, శివారెడ్డి, నాగరాజు నరేందర్ ,పరుశురాం, కొండప్ప, రాము , శ్రీహరి సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేటలో రోజురోజుకు పెరిగిపోతున్నా అధికార పార్టీ నాయకుల అరాచకాలు...

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలకు అండగా పోలీసులు.




నివాస్ న్యూస్ నర్సంపేట

కలెక్టర్ సి పి, డీసీపీ నర్సంపేట లో జరుగుతున్న అరాచకాల పైన ప్రత్యేక సమీక్ష జరపాలి. శాంతి భద్రతలను కాపాడడంలో విఫలమైన పోలీసులు, నిలిచిపోయిన అభివృద్ధి. బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నర్సంపేట నియోజకవర్గం లో గత 15 నెలలుగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు కబ్జాలు దాడుల పైన అధికారులు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు మరింతగా పెరిగిపోతున్నాయి.కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు అండగా స్థానిక సీఐ నిలవడంతో అదే పనిగా రెచ్చిపోతున్నా నాయకులు. నర్సంపేటలో పోలీసుల తీరు పైన గతంలో సిపి కి లేఖలు రాసిన మీడియా సమావేశాలు పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి మార్పు లేదు, ప్రభుత్వ ప్రైవేటు స్థలాల పైన కన్నేసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు. పోలీసులు రెవిన్యూ మున్సిపాలిటీ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు పూర్తిగా అనుకూలంగా వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నవి. 10 సంవత్సరాలుగా అభివృద్ధి, సంక్షేమం, శాంతికి నిలయంగా ఉన్న నర్సంపేట నేడు ఆశాంతి అల్లర్లు అరాచకం వైపు నడవడం దురదృష్టకరం. మీడియా ప్రతిపక్షాలు నర్సంపేటలో జరుగుతున్న పరిణామాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్న పరిష్కరించడంలో అధికార యంత్రంగం పూర్తిగా విఫలమైంది. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న పరిణామాల పైన,నమోదవుతున్నా కేసుల పైనా నూతనంగా వచ్చిన సిపి డీసీపీ కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూన్నాను....

# నిబంధనలను అతిక్రమించి భూ దందాలకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## అనర్హుల స్వాధీనంలోని ప్రభుత్వ అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నివాస్ న్యూస్ నర్సంపేట

ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ వద్ద ఆందోళన–వినతి ప్రభుత్వ అసైన్డ్ భూములలో భూ దందాలకు పాల్పడుతూ నిబంధనలను అతిక్రమిస్తూ శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్న వ్యక్తుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసీపీఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలో అత్యంత విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములను భూ కబ్జాదారుల నుంచి కాపాడాలని పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలని కోరుతూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఆర్డీవో ఉమాదేవి కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం జనాభాపరంగా పెరిగి మునిసిపాలిటీ గా అవతరించిందని కానీ పేదలకు నివసించడానికి నిలువ నీడ లేక వేలాది కుటుంబాలు కిరాయి చెల్లిస్తూ జీవిస్తున్నారని మరోవైపు పేదలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములు రోజురోజుకీ అన్యాక్రాంతం అవుతున్నాయని అధికారాన్ని అండగా చేసుకొని చట్టాలను నిబంధనలను అతిక్రమించి ఏం చేసినా చెల్లుతుందిలే అన్నట్లుగా వ్యవహారిస్తూ ఎలాంటి హక్కులు లేకపోయినా ప్రభుత్వ అసైన్డ్ భూములలో హద్దు రాళ్లు పాతుతూ మధ్యతరగతి ప్రజలను మభ్యపెడుతూ అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో భూకబ్జా దారులు భూమి తమదంటే తమదంటూ గొడవలు పడుతూ లేనిపోని శాంతిభద్రతల సమస్యలను సృష్టిస్తున్నారని దీంతో చుట్టుపక్కల ప్రజానీకం భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 111, 702, 813, 204 తదితర ప్రభుత్వ అసైన్డ్ భూములు యదేచ్ఛగా క్రయవిక్రయాలకు పాల్పడుతున్న అధికార యంత్రాంగంకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అసైన్ భూముల రక్షణకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదలను సమీకరించి అట్టి భూముల రక్షణకు పేదలకు నిలువ నీడ కల్పించడానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాషూక్ స్థానిక నాయకులు గజవెల్లి జగపతి నకినబోయిన మహేష్ అశోక్ మాలమ్మ జమున కృష్ణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో శాశ్వత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

## రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ముఖ్యమంత్రి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగాల కాంపిటీషన్స్ పరీక్షల కోసం ప్రిపేర్ అవడానికి మూడు నియోజకవర్గాల్లో ప్రభుత్వ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాల మక్తల్ నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థుల కోసం మక్తల్ ప్రాంతంలో ప్రభుత్వం తరపున నూతనం గా వివిధ కాంపిటీషన్ ఎగ్జామ్సులకు ఒక నూతన కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ గౌరవ శాసన సభ్యులు .వాకిటి శ్రీహరి నారాయణ పేట శాసన సభ్యులు శ్రీ చిట్టెం పర్ణికరెడ్డి ఈ విషయం పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ మన జిల్లా విద్యారంగంలో వెనకబడిన దని నిరుపేద విద్యార్థులు లక్షల్లో ఫీజులు పెట్టి చదువులను చదవలేరని ఈ ప్రాంతంపై నా విద్యాపరంగా ముఖ్యమంత్రి అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు నారాయణపేట జిల్లాలో మూడు నియోజకవర్గలు అన్నిరంగాల్లో ముందుండేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు తక్షణమే మూడు కోచింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు మేలు చేయాలని వారు అన్నారు కోచింగ్ సెంటర్లు డబ్బులు పెట్టి చదువుకునే స్థాయిలో లేరు కాబట్టి తక్షణమే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఏర్పాటు చేయాలి అని వారు అన్నారు

# జక్లేర్. చెరువు కట్ట రోడ్డు. మరమ్మత్తులు పూర్తి చేయండి.





నీవాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జక్లేర్ చెరువు కట్ట రహదారి.. ఎమ్మెల్యే దృష్టి సారించండి... అంతర్ జిల్లా రోడ్లకు ప్రాముఖ్యతనివ్వండి.. సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.... మక్తల్ మండల పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై కిలోమీటర్ మేరా రహదారి కంకర తేలి అస్తవ్యస్తంగా మారిందని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి ఈ రహదారిని బీటీగా మార్చాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.కంకర తెరిన ఈ రహదారిపై ఏడాదిన్నరగా ప్రయాణికులు ప్రయాణం చేస్తూ నరకం అనుభవిస్తున్నారని ఇంకెంతకాలం ఈ నరకం అనుభవించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కంకర తేరిన రహదారిపై నిరంతరం ఆటోలు,ద్విచక్ర వాహనాలు,కార్లు, బస్సులు,ట్రాక్టర్లు,టిప్పర్లు తిరుగుతుంటాయని వీటితోపాటు అంతరాష్ట్ర రహదారి పైకి అనేక వాహనాలు చేరుకొని అటు ఉమ్మడి జిల్లా కేంద్రంతో పాటు రాష్ట్ర రాజధానికి,ఇటు నియోజకవర్గ కేంద్రం నుంచి రాయచూరు కర్ణాటక ప్రాంతానికి, అదేవిధంగా ఆత్మకూరు, కొత్తకోట,పెబ్బేరు,గద్వాల వనపర్తి ప్రాంతాలకు,ఇదే రహదారిపై జిల్లా కేంద్రమైన నారాయణపేట తో పాటు ఉట్కూర్,ధన్వాడ,వరకు నిరంతరం వ్యాపారస్తులు ప్రయాణిస్తుంటారని ఈ రోడ్డుపైనే జిల్లా స్థాయి అధికారుల నుండి క్షేత్రస్థాయి వరకు అధికారులు ప్రయాణిస్తుంటారని కానీ ఈ రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలనే కనీస ఆలోచన కూడా లేనట్టుగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రహదారులను మానిటరింగ్ చేసే ఆర్ అండ్ బి అధికారులు ఇంతకూ ఉద్యోగాలు చేస్తున్నారా లేక నిద్రమత్తులో ఉన్నారా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన ప్రజల ఇబ్బందులు మాత్రం తొలగడం లేదనేదానికి ఈ రహదారి నిదర్శనమన్నారు.తక్షణమే అధికారులు ,ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ జక్లేర్ చెరువు కట్ట రహదారితో పాటు అంతర్ జిల్లా రోడ్లకు ప్రాముఖ్యతనిచ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.లేదంటే ప్రయాణికులందరినీ సంఘటితం చేసి కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని మహేష్ గౌడ్ హెచ్చరించారు.

# మినిస్టర్ క్వార్టర్స్ లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం





పటాన్ చేరు: మార్చ్ 11 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రులు దామోదర రాజనర్సింహ కొండా సురేఖ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు,సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు ఇరువురు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విరివిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి వాడలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సేకరించి తీసుకురావాలని కోరారు. అసెంబ్లీ పూర్తవ్వగానే ఎస్డిఎఫ్ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల పనులను కార్యకర్తలకే కేటాయించేలా ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని ప్రతి నాయకుడు కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పించి వారిని నాయకులుగా తయారు చేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో కి తీసుకెళ్తే ప్రజల మద్దతు లభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# మిర్చికి క్వింటాలు రూ. 20 వేలకు కొనండి

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో ఈ ఏడాది ధరలు లేక మిర్చి రైతులు ఇబ్బంది పడుతున్నారని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. రైతు సమస్యలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ మిర్చికి గత ఏడాది వరకు క్వింటాలు కనీస ధర రూ.18 వేలు, గరిష్టంగా రూ.27 వేలకు పలికిందని కానీ ఈ ఏడాది కనీస ధర రూ. 9 వేలకు తగ్గిందని గరిష్ట ధర రూ.13 వేలకు కొంటున్నారని దీని వల్ల రైతులకు ఎకరాకు రూ.10 వేలు నష్టం వస్తుందన్నారు. నల్లతామర వల్ల దిగుబడి తగ్గిందని తెలిపారు. పత్తి కొనుగోలు చేయాల్సిన సిసిఐ ప్రేక్షకపాత్ర పోషించిందని రైతుల నుంచి మద్ధతు ధర రూ.7521కి కొనుగోలు చేయాల్సి ఉండగా కేవలం రూ.5 వేలుకు వ్యాపారులు కొంటున్నారని తెలిపారు. మార్కెట్ యార్డులో కొనుగోలు చేయాల్సిన సిసిఐ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు చేస్తుందని దీని వల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో శనగల ధర పడిపోయిందని, క్వింటాలు రూ.5వేలకు కొంటున్నారని తెలిపారు. కోకో పంట ధర కూడా బాగా పడిపోయిందన్నారు.బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో 2 లక్షల ఎకరాల్లో పండించిన బర్లీ పొగాకుకు ధర లేదని, పొగాకు బోర్డు తమకు బర్లీ పొగాకు తమకు సంబంధం లేదని చెబుతోందని ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది ఉత్తత్తి అయిన ధాన్యం దిగుబడులు ఇంకా 60 శాతం వరకు పొలాల్లో కుప్పలు వేసి ఉంచారని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ధరల స్థిరీకరణ నిధిని రూ.300 కోట్లకు పరిమితం చేయడం తగదన్నారు. ప్రస్తుతం ఉన్న కౌలు రైతు చట్టం మార్పునకు చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు జిల్లాలో 40 వేల మంది రైతులకు సిసిఆర్సి కార్డులు ఇచ్చినా ఐదు వేల మందికి కూడా రుణాలు ఇవ్వలేదన్నారు. ఆత్మహత్యల్లో కౌలు రైతులు 95 శాతం ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి రైతులకు మేలు చేయాలన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు11 వేల కోట్ల నిధులు విడుదల




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11**

55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ టీజీ డబ్ల్యూ, ఐ డి సి కి నిర్మాణ బాధ్యతలు అప్పగింత ఒక్కో క్యాంపస్ నిర్మాణానికి 200 కోట్లు కేటాయింపు ఉత్తర్వులు విడుదల చేసిన తెలంగాణ సర్కార్. డాక్టర్ దనసరి సీతక్క పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి


# మధ్యతరగతి కుటుంబాలకు రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా: సీఎం చంద్రబాబు



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 11**

మధ్యతరగతి కుటుంబాలకు రూ. 2. 5 లక్షల ఆరోగ్య బీమా: సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ : రాష్ట్ర ప్రజల సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వైద్య సేవను హైబ్రిడ్ విధానంలోకి విస్తరిస్తామన్నారు. బీమా, పీఎంజేఏవై, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు రూ. 2. 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీని, పేద కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రూ. 25 లక్షల వరకు ఉచిత చికిత్సలు అందిస్తామని ప్రకటించారు.

# రౌడీలను వదిలిపెట్టమని అసెంబ్లీ సాక్షిగా హెచ్చరిస్తున్నాను.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 11**

సోషల్ మీడియాలో విచ్చలవిడితనం పెరిగిపోయింది. ఇప్పుడు అసెంబ్లీలో బూతులు మాట్లాడే వారు లేకపోవడం సంతోషకరం : సిఎం చంద్రబాబు నాయుడు.

# నేను కూడా వివేకానంద రెడ్డిది గుండెపోటు మరణం అనే అనుకున్నాను.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 11**

సునీత పోస్టుమార్టం అడగకపోతే వివేకా అంత్యక్రియలు జరిపించేసి ఉండేవాళు . నేరాలు-ఘోరాలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. సంచలన కేసు వచ్చినప్పుడు పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది :సిఎం చంద్రబాబు.

# నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11**

తెలంగాణ భవన్లో కెసిఆర్ అధ్యక్షతన ఇవాళ బి ఆర్ ఎస్ శాసనసభాపక్షం భేటీ కానుంది. బడ్జెట్ సమావేశాలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రజాప్రతినిధులకు కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లడంపై మార్గనిర్దేశం చేయనున్నారు. బడ్జెట్ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. 17 లేదా 19న ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

# రాజధాని నిర్మాణం కోసం తీసుకునే రుణాలు రాష్ట్ర అప్పుల పరిమితిలో లెక్కించకూడదు కేంద్రం

## వైసీపీ ఎంపీ కీ షాక్

GOVERNMENT OF INDIA
MINISTRY OF FINANCE
DEPARTMENT OF EXPENDITURE

**LOK SABHA**
**UNSTARRED QUESTION No. 1703**

TO BE ANSWERED ON MONDAY, MARCH 10, 2025/PHALGUNA 19, 1946 (SAKA)

**ALLOCATION OF FUNDS FOR NEW CAPITAL OF ANDHRA PRADESH**

**1703. Shri Maddila Gurumoorthy:**

Will the Minister of FINANCE be pleased to state:

a) the total amount of funds contributed by the Government for the construction of the Assembly, Secretariat, and Raj Bhavan in Andhra Pradesh as part of its support for the development of the new capital;
b) the time by which the funds were allocated and disbursed for these projects, and whether any additional allocations are planned for the future;
c) Whether the Government has fulfilled its promise of providing Rs. 15,000 crore towards the development of the capital region of Andhra Pradesh;
d) if so, whether this financial support falls within the Fiscal Responsibility and Budget Management (FRBM) limits of the State; and
e) the steps being taken by the Government to ensure the these funds are utilized effectively and that the development of the capital region proceeds as per the planned timeline?

**ANSWER**

**THE MINISTER OF STATE FOR FINANCE**
**(SHRI PANKAJ CHAUDHARY)**

(a) to (d): The Government of India has provided Rs. 2500 crore as Special Assistance (Grants) to Andhra Pradesh for development of essential infrastructure in the Capital City. Further, the Government of India has facilitated the approval and signing of multilateral loan assistance amounting to Japanese Yen (JPY) 121,972,000,000 (approx. USD 800 million / INR 6700 cr) each from the World Bank (WB) and the Asian Development Bank (ADB) for the Amaravati Integrated Urban Development Program and Amaravati Inclusive and Sustainable Capital City Development Program, respectively. The loan assistance will, among other things, facilitate the development of key public infrastructure within the Amaravati Government Complex (AGC), envisioned by the Government of Andhra Pradesh. The WB loan became effective on January 22, 2025, while the ADB loan took effect on February 10, 2025. However, no disbursements have been released under these loans so far. The Government of India has also decided to provide counterpart funding of not more than 10% of the total current project cost (i.e. maximum of Rs. 1500 crore) as Special Assistance (Grant) to Andhra Pradesh. It has also been decided that the loan provided for the project will not be counted in borrowing ceiling of Andhra Pradesh.

(e): Utilization of funds provided will be governed by the prescribed guidelines/conditions of the loan and monitoring mechanism laid down in the loan approved.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 11**

అమరావతి రాజధాని నిర్మాణం కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలోకి రావని స్పష్టం చేసిన కేంద్ర ఆర్థికశాఖ. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంటుకు చెప్పిన కేంద్ర ఆర్థిక శాఖ.లోక్సభలో వైకాపా ఎంపి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో అన్ని వివరాలు వెల్లడించిన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఏవీ ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని స్పష్టం చేసిన కేంద్రం.

# విద్యార్థులు ఇంగ్లీషు లో ప్రావీణ్యం సాధించాలి

## -వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ లోకనాథం






**బొల్లారం: మార్చ్ 11 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

వశిష్ట పాఠశాలలో క్వెస్ట్ ఇంగ్లీష్ ఫెస్ట్ మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు ఇంగ్లీషు భాషా ప్రతిభను ప్రదర్శించేందుకు అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు నాటికలు, వక్తృత్వ పోటీలు,కథా వచనం వంటి ఎన్నో ఆహ్లాదకరమైన ప్రదర్శనలు ఇచ్చారు. ప్రత్యేక ఆకర్షణగా విధ్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంచాయి. అంతేకాకుండా, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆంగ్ల గీతాలు, నృత్య ప్రదర్శనలు ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకనాథం మాట్లాడుతూ ఇంగ్లీషు భాషా ప్రాముఖ్యతను తెలియజేస్తూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ ఉత్సవం యొక్క లక్ష్యం అని ఆయన చెప్పారు.

విజేతలకు పతకాలు మరియు ధృవపత్రాలను అందజేశారు.ఈ వేడుకకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# టీటీడీ శ్రీవారి ఆలయంలో పరకామణిలో లెక్కింపులో అవకతవకలు

తిరుమల నివాస్ న్యూస్ మార్చి 11

శ్రీవారికి సమర్పించిన హుండీ కానుకల్లో చేతివాటం ప్రదర్శించిన టీటీడీ ఉద్యోగి కృష్ణ కుమార్ హుండీ లెక్కింపులో విదేశీ కరెన్సీని స్వాహా చేసిన సీనియర్ అసిస్టెంట్ కృష్ణ కుమార్ గత సంవత్సరం ఒక నెలలో రూ. 6 లక్షల విదేశీ కరెన్సీ స్వాహా హుండీలో వచ్చిన విదేశీ కరెన్సీని ప్రతినెల1వ తేది తిరుమల పరకామణిలో జమ చేయాలి విదేశీ కరెన్సీ లెక్కింపులో తేడాలు జరిగినట్లు గుర్తించిన టీటీడీ విజిలెన్స్ వింగ్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ కుమార్ అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించిన విజిలెన్స్ వింగ్నివేదికను టీటీడీ




ఈవో శ్యామలరావుకు సమర్పించిన విజిలెన్స్ వింగ్ నివేదిక ఆధారంగా కృష్ణ కుమార్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఈవో శ్యామలరావు.

# ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై స్పందించిన అమృత

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై అమృత స్పందించారు. 2018లో తెలుగు రాష్ట్రాల్లో ప్రణయ్ హత్య కేసు సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఏ-2 నిందితుడికి మరణ శిక్ష, మిగతా నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పును వెలువరించింది. ఈ తీర్పుపై అమృత స్పందించారు. ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. ఈ కేసులో న్యాయం జరిగిందని, పరువు పేరిట చేసే దురాగతాలు ఈ తీర్పుతో అయినా తగ్గుముఖం పడతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తన నిరీక్షణ ముగిసిందని, న్యాయం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తన హృదయం భావోద్వేగాలతో నిండిపోయిందని రాసుకొచ్చారు. తనకు అండగా నిలిచిన పోలీసు శాఖ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మీడియా సిబ్బందికి




ఆమె ధన్యవాదాలు తెలిపారు. తన బిడ్డ పెద్దవాడవుతున్నాడని, తన మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అలాగే అతని భవిష్యత్తును కాపాడుకోవడానికి నేను మీడియా ముందు కనిపించలేనని అన్నారు. తాను ఎలాంటి మీడియా సమావేశాలు నిర్వహించలేనని పేర్కొన్నారు. దయచేసి మా శ్రేయోభిలాషులందరూ తమ గోప్యతను అర్థం చేసుకొని గౌరవించాలని అభ్యర్థిస్తున్నానని ఆమె రాసుకొచ్చారు.

# ఉక్కు కాంట్రాక్టు కార్మికుల తొలగింపును ఆపాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సీతమ్మధార (విశాఖపట్నం) : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులను వెంటనే ఆపాలని కోరుతూ విశాఖ అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం ఎదురుగానున్న రీజనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ (సెంట్రల్) కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌లో అనేక సంవత్సరాల నుంచి 15 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వారిలో పెక్కు మంది స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం భూములను త్యాగం చేసిన నిర్వాసితులే ఉన్నారని తెలిపారు. వారంతా ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్‌ను రక్షిస్తామని, దానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఒకపక్క చెబుతూ మరోపక్క ప్లాంటును ప్రయివేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే 900 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారని, ప్రతి మూడు నెలలకు 1400 మంది చొప్పున మొత్తం 5600 మందిని తొలగించేందుకు కుటిలయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వారందరికీ ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మె చేయడానికి కార్మికవర్గం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి కుమార్, ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు జి శ్రీనివాస్, నమ్మి రమణ, మంత్రి రవి, కె వంశీ, యు అప్పారావు, పి భాస్కరరావు, రామిరెడ్డి పాల్గొన్నారు.

స్టీల్ హెచ్ఒడి కార్యాలయాల వద్ద ఆందోళనలు

కాంట్రాక్టు కార్మికుల తొలగింపులను ఆపాలని, ఉక్కు నేత అయోధ్యరామ్‌కు ప్లాంట్ యాజమాన్యం ఇచ్చిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్‌లోని హెచ్ఒడిల కార్యాలయాల వద్ద ఉక్కు కార్మికులు ధర్నాలు నిర్వహించారు

# మొక్కలు నాటి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట నకిలీ మొక్కలు నాటి నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయిల్ ఫెడ్ పరిధిలోని అశ్వారావుపేట జోన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫాం ఆయిల్ రైతులు ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డికి రాసిన వినతి పత్రాన్ని మంగళవారం ఇంచార్జ్ డి.ఓ నాయుడు రాధా క్రిష్ణ కు ఆయిల్ఫెడ్ డివిజనల్ కార్యాలయంలో అందించారు. అందులోని సారాంశం ప్రకారం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఆయిల్ ఫాం రైతులు మైన మేము 2016 నుండి 2022 మధ్య కాలంలో ఆయిల్ ఫాం తోటలు నాటిన వాటిల్లో దాదాపుగా 50 శాతం పైగా కాపు రాని (ఆఫ్ టైపు),కాపు వచ్చినా పెరుగుదల లేని గెలలు తో ఆర్థికంగా నష్టపోతున్నాం.ఇట్టి విషయం మీకు గతంలో దరఖాస్తులు చేసి ఉన్నాం.నేటి వరకు మీరు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సమస్య తీవ్రత దృష్ట్యా మీరు స్పందించి ఈ తోటల్లో ఐఐఓపీఆర్ శాస్త్రవేత్తల ద్వారా పరిశీలన చేయించి రైతులు ఏ మేరకు నష్టపోయిన ది ఒక నిర్ణయానికి వచ్చి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. వినతి పత్రం స్వీకరించిన రాధా క్రిష్ణ ఆయిల్ ఫెడ్ ఉన్నతాధికారులకు తెలియజేస్తానని అన్నారు.

# వైసీపీ మాజీమంత్రి రోజా మెడకు 'ఆడుదాం ఆంధ్రా' ఉచ్చు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 11

వైసీపీ హయాంలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో నిధుల అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు. రూ.125 కోట్ల నిధులు గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు..ఆడవాం ఆంధ్రా' పేరుతో రోజా భారీగా లబ్ది పొందినట్లు ఆరోపణ. రోజూ అవినీతిపై ఇప్పటికే ఆధారాలతో ప్రభుత్వానికి ఫిర్యాదులు.

# ఏపీలో మహిళలకు అండగా 'శక్తి యాప్'




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 11

ఏపీ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన 'శక్తి యాప్' మహిళలు, చిన్నారుల భద్రతకు భరోసాగా నిలవనుందని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు. సుమారు లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల్ని తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రతిభా భారతికి ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్ పదవి ఇవ్వడం చంద్రబాబు ఘనతకు నిదర్శనమని కొనియాడారు.

# ఏపీలో ప్రభుత్వ స్కూళ్లకు కొత్త యూనిఫామ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 11

వచ్చే విద్యా సంవత్సరం ఆరంభం (జూన్ 12) నుంచి స్కూల్ యూనిఫామ్లు మారనున్నాయి. కొత్త యూనిఫామ్లకు మంత్రి లోకేశ్ ఆమోదం తెలిపారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన రంగులు, గుర్తులు లేకుండా ఈ యూనిఫాం రూపొందించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లో భాగంగా స్టూడెంట్లకు యూనిఫామ్, బ్యాగు, బెల్ట్ ప్రభుత్వం అందించనుంది.

# విజయవాడలో ఆశా వర్కర్ల భారీ ధర్నా



విజయవాడ నివాస్ న్యూస్ మార్చ్ 11

తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ ఆశా వర్కర్లు ఇవాళ 'చలో విజయవాడ' చేపట్టారు. పలు జిల్లాల్లో కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయినప్పటికీ విజయవాడలోని ధర్నా చౌక్కు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రూ.26వేల కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రూ. 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, పని భారాన్ని తగ్గించాలని వారు కోరుతున్నారు.

# ఎర్రవెల్లి నివాసం నుండి తెలంగాణ భవన్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11

మరికాసేపట్లో తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం.

# సుప్రీంకోర్టు జడ్జిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ బాధ్యతలు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11

సుప్రీంకోర్టు నూతన జడ్జిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు కొలిజియం జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీను ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తాజాగా ఆయన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన కలకత్తా జడ్జిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు...

# కరకట్టఎత్తు పెంచిఏటూరునాగారం గ్రామపంచాయతీ ప్రజలకు రక్షణ కల్పించే అవకాశం ఉన్నదా లేదా,గండేపల్లి సత్యం



ఏటూరునాగారం నివాస్ న్యూస్ మార్చి 11

మార్చి 11 మంగళవారం రోజున ఏటూరునాగారం బీజేపీ మండలపార్టీ అధ్యక్షులు వినుకొల్లా చక్రవర్తి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఏటూరునాగారం రామన్న గూడెం చుట్టూ ఉన్నా కరకట్టను పర్శి లించడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం పాల్గొని మాట్లాడుతూ ఈ సంత్సరం కరకట్ట ఎత్తు పెంచి గ్రామపంచాయతీ ప్రజలకు రక్షణ కల్పించే అవకాశం ఉన్నదా లేదా అన్నారు అదేవిదంగా గత 20సంత్సరాల క్రితం గోదావరివరదల వలన ఏటూరునాగారం గ్రామ పంచాయతీ ప్రజలు వర్షాకాలం రాగానే అనేక ఇబ్బందులకు గురికావడం వలన అప్పుడు ఉన్నా ప్రభుత్వం ఏటూరునాగారం రామన్న గూడెం ప్రజలకు రక్షణ ఉండాలనే ఉద్దేశ్యం తొ వరదలు వచ్చిన గ్రామాలకి రాకుండా ఉండడం కోసం కరకట్ట పొయ్యడం జరిగింది కానీ ప్రతి సంత్సరం వర్షాలు రావడం వలన కరకట్ట చుట్టూ ఇసిక తియ్యడం వలన బారివర్షాలు వస్తే గోదావరి నీళ్లు ఏటూరునాగారం గ్రామపంచాయతీ లో ఉన్నా ఇండ్లలోకీ రావడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురివుతున్నారని అన్నారు అదేవిదంగా 2022లో భారీ వర్షాలు పడటం వలన ఏటూరునాగారం గ్రామంలోకి వరదనీరు రావడం వలన ఏటూరునాగారం లో పర్యటన కు వచ్చిన నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చి ఏటూరునాగారం రామన్న గూడెం కరకట్ట ఎత్తు పెంచుతామనీ చెప్పినారు కానీ ఇంతవరకు ఎత్తు పెంచిన చరిత్ర లేదు కానీ మారమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కుడా మారమ్మత్తుల కోసం 70లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో ఇంతవరకు చెప్పకపోవడం బాధాకరమని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం అన్నారు ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి కర్నె సంపత్ బీజేవైఎం అధ్యక్షులు పెయ్యాల రాఖేష్ యువ మోర్చా నాయకులు రాజు వాటికే నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# మొదటి పేజీ తరువాయి

## రేపటి(మార్చి12) నుంచే అసెంబ్లీ 17న లేదా 19న బడ్జెట్.

ఎండగట్టనుంది. దేశవ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీని కార్నర్ చేయనుంది. సాగు, తాగునీటితో పాటు రుణమాఫీ, రైతు భరోసా, గురుకులాలు, గ్యారంటీల అమలుపై అధికార పక్షాన్ని ప్రతిపక్షాలు ఇరుకునపెట్టేందుకు సిద్ధమవుతున్నాయి.


అన్ని ప్రశ్నలకు అధికారులు పూర్తి సమాధానాలు పంపాలి: సీఎస్

అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు సంబంధించి ఉన్నతాధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆఫీసర్లకు ఆమె సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సీఎస్ స్పష్టంచేశారు.

# గిరిజన విద్యకు బలమైన పునాది సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ

## ములుగు జిల్లాలో 1000 కోట్ల నిధులతో భారీ విద్యా ప్రాజెక్ట్





No. 42-1/2024-CU.II
Government of India
Ministry of Education
Department of Higher Education

Shastri Bhawan, New Delhi
Dated: 11th March 2025

To,
The Registrar,
University of Hyderabad
(Mentor for SSCTU)
New Delhi-110025.

**Subject: Appointment of the first Vice Chancellor, Sammakka Sarakka Central Tribal University (SSCTU), Telangana-reg.**

Sir,

I am directed to convey that the Hon'ble President of India in her capacity as the Visitor of the SSCTU, has been pleased to appoint Prof. Lakshmi Srinivas Yedavalli, Aurora Higher Education and Research Academy, Hyderabad as the first Vice Chancellor of the University for a term of five years from the date on which he enters upon his office or until he attains the age of 70 years, whichever is earlier.

2. The terms and conditions of the services of Prof. Lakshmi Srinivas Yedavalli as the Vice-Chancellor of the SSCTU shall be those as set forth in the Act, Statutes and Ordinances etc of the University.

Yours faithfully,
**(Shreya Bhardwaj)**
Deputy Secretary to the Govt. of India

1. Prof. Lakshmi Srinivas Yedavalli, Aurora Higher Education and Research Academy, Hyderabad.
2. The Registrar, Aurora Higher Education and Research Academy, Hyderabad.
3. President's Secretariat New Delhi (Attn: Shivendra Chaturvedi, Director), w.r.t ID No. CIII-07057/1/2024-CA-III dated 10.03.2025.
4. The Secretary, University Grants Commission, New Delhi.
5. The Secretary General, Association of Indian Universities, New Delhi.
6. PS to EM/ PS to MoS (SM)/ PS to MoS (JC).
7. PPS to Secretary (HE).
8. PPS to AS (Edu).
9. CMIS for placing on the website of MoE.

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 11

తెలంగాణ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు సంస్కరణాత్మక మైలురాయిగా నిలుస్తున్న సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం గిరిజన సమాజానికి గర్వకారణంగా మారింది. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్య కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ఈ యూనివర్సిటీ, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రంగా మారనుంది.

తొలి వైస్ ఛాన్సలర్‌గా లక్ష్మి శ్రీనివాస్ యడవల్లి

ఈ ప్రతిష్టాత్మక యూనివర్సిటీకి తొలి వైస్ ఛాన్సలర్‌గా డా. లక్ష్మి శ్రీనివాస్ యడవల్లి నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.

బీజేపీ నేతల అహర్నిశ కృషి

ఈ యూనివర్సిటీ తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారక్కల పేరుతో స్థాపించబడటం విశేషం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ , అహర్నిశ కృషి వల్ల ఈ ప్రతిష్టాత్మక విద్యా సంస్థ తెలంగాణకు దక్కింది. గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ యూనివర్సిటీని మంజూరు చేయడం ప్రధాని మోడీ దృఢ సంకల్పానికి నిదర్శనం అని బీజేపీ నేతలు వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రభుత్వ సహకారం- భూమి మంజూరులో కీలక పాత్ర

యూనివర్సిటీ నిర్మాణానికి వందల ఎకరాల భూమి కేటాయించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, కొండా సురేఖ కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ యూనివర్సిటీ కోసం తగిన మౌలిక వసతులు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని నేతలు పేర్కొన్నారు.

గిరిజన విద్యార్థులకు అపూర్వ అవకాశాలు

ములుగు జిల్లాలో వేలాది గిరిజన విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. దీని వల్ల వారిపై ఆర్థిక భారం పెరిగి, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పుడు ఈ యూనివర్సిటీ అందుబాటులోకి రావడం వల్ల వారి భవిష్యత్తుకు అద్భుత అవకాశాలు సిద్ధమవుతాయి. ప్రపంచ స్థాయి విద్యను స్వస్థలంలోనే పొందే అవకాశాన్ని ఈ యూనివర్సిటీ కల్పించనుంది.

సమగ్ర అభివృద్ధికి బీజం వేస్తున్న యూనివర్సిటీ

ఈ యూనివర్సిటీ ములుగు జిల్లాలో విద్య, పరిశోధన, ఉపాధికి కొత్త మార్గాలను సృష్టించనుంది. గిరిజన విద్యార్థుల అభివృద్ధికి ఇది ఒక శుభసూచకంగా మారనుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో ఈ విద్యాసంస్థ తెలంగాణలో విద్యా విప్లవానికి నాంది కాబోతోంది.

తెలంగాణ విద్యా రంగానికి నూతన దిశ

ఈ యూనివర్సిటీ గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే గొప్ప అవకాశంగా మారుతుందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్, బలరాం నాయక్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, డీకే అరుణ తదితరులకు ములుగు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ తెలంగాణ గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు బలమైన వేదికగా నిలవనుంది. 1000 కోట్ల రూపాయల నిధులతో నిర్మితమవుతున్న ఈ యూనివర్సిటీ గిరిజన సమాజ భవిష్యత్తును మారుస్తుందని నమ్మకంతో ప్రజలు ప్రశంసిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురానుంది. ఘన విజయానికి నాంది పడిన సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ!

# సమ్మర్ హాలిడేస్ ప్రకటించి ప్రభుత్వం ఏప్రిల్ 23 నుంచి సెలవులే సెలవులు.




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 11

ఎండలు మండుతున్నాయి.. రాబోయే రోజుల్లో మరింత టెంపరేచర్ పెరగనుంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 2025, మార్చి 15వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశించింది సర్కార్. టైమింగ్స్ కూడా ప్రకటించింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలు ఉంటాయని స్పష్టం చేసింది ప్రభుత్వం. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అంతే కాకుండా తెలంగాణలో వెండల తీవ్రత పెరిగింది. ఈ క్రమంలో హాఫ్ డే స్కూల్స్ ను మార్చి 15 నుంచి నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. మార్చి 15 నుంచి సర్కారు స్కూళ్లతో పాటు ప్రైవేటు, ఎయిడెడ్ ఇతర అన్ని మేనేజ్మెంట్ల పరిధిలోని బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకే నిర్వహించనున్నారు. అయితే,

టెన్త్ పబ్లిక్ పరీక్షలు కొనసాగే బడుల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు నిర్వహించాలని సూచించారు. లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి.

# హనుమకొండ బ్రేకింగ్



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ మార్చి 11**

తెల్లవారుజామున హన్మకొండ సుబేదారి సిగ్నల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం నలుగురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం.. ప్రమాదంలో పూర్తిగా ధ్వంసమైన ట్రాఫిక్ సిగ్నల్స్.. సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు నిర్వహిస్తున్న సుబేదారి పోలీసులు..


# భూములు కోల్పోతున్నరైతుల పక్షాన నిలబడి నా రైతన్నలకు నష్టపరిహారం ఇప్పిస్తా: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసర్వే లో భాగంగా మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం బాపూర్, దంతన్ పల్లి గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతుల దగ్గర ఊట్కూర్ రైతు వేదిక వద్ద మాట్లాడుతున్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు "వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని ,అలాగే భూములు కోల్పోయిన రైతులకు నష్టరిహారం ఒకేసారి అందేలా చర్యలు తీసుకుంటామని,కనుక రైతులు సర్వేకు సహకరించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# విజయసాయిరెడ్డికి మంగళగిరి సీఐడీ పోలీసుల నోటీసులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 11**

ఎల్లుండి విచారణకు హాజరుకావాలని ఆదేశం. నోటీసుల్లో 506, 384, 420, 109, 467, 120(b), రెడ్‌విత్ 34 BNS సెక్షన్ల ప్రస్తావన.

# గుంటూరుక్వశ్చన్ పేపర్ లీకేజ్ నిందితుల అరెస్ట్



**గుంటూరు నివాస్ న్యూస్ మార్చి 11**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బీఈడీ ప్రశ్నాపత్రం లీకేజ్ వ్యవహారంలో నిందితులను పెదకాకాని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పీ సతీశ్ కుమార్ తన కార్యాలయంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. వివేకానంద కళాశాల కరస్పాండెంట్ ఏ1 రఫీ ఏ2, ఏ3గా ఉన్న నిందితులు సురేశ్, స్వర్ణరాజ్తో కలిసి క్వశ్చన్ పేపర్ని సామాజిక మాధ్యమాల ద్వారా లీక్ చేశారన్నారు. ఈ కేసులో 10 మందిని అరెస్టు చేశామన్నారు.

# జనసేన ఆవిర్భావ సభ భద్రత ఏర్పాట్లపై మంత్రి మనోహర్ సమీక్ష



**పిఠాపురం నివాస్ న్యూస్ మార్చి 11**

పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా ఈనెల 14వ తేదీన జరుగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. భద్రత ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. చిత్రాడ వద్ద సభాస్థలిని మంత్రి పరిశీలించారు. సభకు తరలివచ్చే లక్షలాదిమంది కార్యకర్తలకు, అభిమానులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ముఖ్యంగా ట్రాఫిక్ మళ్లింపులు, నిర్దేశిత పార్కింగ్ స్థలానికి వాహనాలు తేలికగా చేరుకునే చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ చేస్తున్న ఏర్పాట్లను అధికారులకు తెలియజేశారు. అనంతరం ప్రధాన వేదిక, డీ జోన్, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీ, మీడియా గ్యాలరీ, విఐపి ల గ్యాలరీలను పరిశీలించారు. సభ ప్రాంగణంలోనూ, హైవే వెంబడి సీసీ కెమెరాలు ఏర్పాటుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే పంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సచివాలయంలో సి ఎస్ గా పని చేసిన గంగారం మృతి

## ప్రాణం తీసిన లిఫ్ట్ ...లిఫ్ట్ ప్రమాదంలో కమాండెంట్ తోట గంగారాం మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11**

తెలంగాణ సచివాలయంలో సీఎస్ఓగా పని చేసిన గంగారాం జిల్లా కేంద్రంలోని ఒక అపార్ట్మెంట్ లో అర్ధరాత్రి లిఫ్ట్ వచ్చిందనుకుని డోర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లడంతో కింద పడిన గంగారాం మూడో ఫ్లోర్ నుంచి ఒకటో ఫ్లోర్‌లో ఉన్న లిఫ్ట్‌పై పడిన గంగారాం.. ఆసుపత్రికి తరలించే లోపే మృతి మృతుడికి భార్య రేఖ, కొడుకు సతీష్ కుమార్, ఇద్దరు కూతుళ్లు గౌతమి, మీనల్ నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామినికి చెందిన గంగారాం

# ఇన్‌వర్డ్ సెక్షన్ కలెక్టర్ ఆఫ్ ఖలా



తేది : 11/3/2025

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్, ఖమ్మం
గారి దివ్యసముఖమునకు నమస్కరించి వ్రాసుకొను విన్నపము.

అయ్యా!

విషయం :- సినిమా యాక్టర్ మంచు మోహన్‌బాబు సినిమా యాక్టర్ సౌందర్య, ఆమె తమ్ముడు అమర్నాథ్‌లను హెలికాప్టర్ ప్రమాదంలో హత్య చేయించిన విషయమై తగు చర్యలు తీసుకొనుట గురించి.

నేను అనగా ఎదురుగట్ల చిట్టిమల్లు, తండ్రి : చిన్నసాయిలు (లేటు), నివాసం : సత్యనారాయణపురం, ఏదులాపురం జి.పి., ఖమ్మం (రూరల్) మండలం, ఖమ్మం జిల్లా. సినిమా యాక్టర్ సౌందర్య గారి జల్‌పల్లి, శంశాబాద్, హైద్రాబాద్‌లో ఉన్న 6 ఎకరముల గెస్ట్‌హౌస్ సౌందర్యగారిని విక్రయించమని మంచు మోహన్‌బాబు గారు అడగగా, సినిమా యాక్టర్ సౌందర్య మరియు ఆమె తమ్ముడు అమర్నాథ్ నిరాకరించారు అని కక్ష పెంచుకున్న మంచు మోహన్‌బాబు

ది. 17, ఏప్రిల్ 2004 న బెంగుళూరు నుండి తెలంగాణకు పార్టీ ప్రచారానికి హెలికాప్టర్‌లో సినిమా యాక్టర్ సౌందర్య, ఆమె తమ్ముడు అమర్నాథ్ వస్తున్న క్రమంలో ఇద్దరిని సాక్ష్యాలు దొరకకుండా హెలికాప్టర్ ప్రమాదంలో హత్య చేయించాడు. ఆ తర్వాత జల్‌పల్లిలో ఉన్న 6 ఎకరముల గెస్ట్‌హౌజ్ అక్రమంగా అనుభవిస్తున్నాడు. జల్‌పల్లి, మంచు టౌన్‌లో ఉన్న గెస్ట్‌హౌస్‌ని గవర్నమెంట్‌కు స్వాధీనం చేయాలని, అనాథ ఆశ్రమం కాని, అలాగే మిలిటరీ సోదరులకు గాని, పోలీస్‌లకు గాని, మీడియా మిత్రులకు కాని, సినిమా యాక్టర్ సౌందర్య గారి జల్‌పల్లి ఉన్న 6 ఎకరముల గెస్ట్‌హౌజ్‌ని ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే మంచు మోహన్‌బాబు గారి చిన్న కుమారుడైన మంచు మనోజ్ గారికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను. అలాగే మంచు మోహన్‌బాబుపై తగు చర్యలు తీసుకుని గెస్ట్‌హౌజ్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరుచున్నాను.

గమనిక :- మంచు మోహన్‌బాబు ద్వారా నాకు ప్రాణహాని ఉన్నది. తగు ప్రాణ రక్షణ కల్పించగలరని ప్రార్థన.

సినిమా యాక్టర్ మంచు మోహన్‌బాబు
జల్‌పల్లి, మంచు టౌన్,
శంశాబాద్, హైద్రాబాద్.

ఇట్లు
తమ విధేయుడు
(ఎదురుగట్ల చిట్టిమల్లు)

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11**

మోహన్ బాబుతో ప్రాణహాని. పోలీసులకు వ్యక్తి ఫిర్యాదు నటుడు మోహన్బాబుతో తనకు ప్రాణహాని ఉందని ఖమ్మం జిల్లా సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఏదురుగట్ల చిట్టిబాబు అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాదు.. సౌందర్యను చంపించింది సైతం మోహన్ బాబేనని ఫిర్యాదులో పేర్కొన్నారు. జల్పల్లిలో మోహన్ బాబు ఉంటున్న టౌన్షిప్ సౌందర్యదేనని, అందులో నుంచి మోహన్బాబును ఖాళీ చేయించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలి

## ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11**



వివరణ ఫిబ్రవరి 12 నుండి జరగబోయే శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి గారు గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ "గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1 న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు . గతంలో చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రూపొందించి ( రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ ఆక్ట్ ,2000) , ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4 వ నిబంధనను పొందుపరిచారు. దాని వల్ల ఆనాడు మాదిగ నిరుద్యోగులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఇప్పుడు ఆ చట్టాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం తప్పని అన్నారు . గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని నేడు రేవంత్ రెడ్డి గారు చూపెట్టితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. 2004 కు ముందు వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు రాగా సుప్రీం కోర్టు 2004లో వర్గీకరణ రద్దు చేసిందనే కారణంతో ఆ నోటిఫికేషన్లలో వర్గీకరణను వర్తింపజేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని అన్నారు. వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారు.వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడానికి మాత్రం కొర్రీలు పెడుతున్నారని అన్నారు. అప్పుడు కాంగ్రెసే,ఇప్పుడు కాంగ్రెసే అధికారంలో ఉందని అన్నారు. ఎస్సీ ఉద్యోగాలను మాలలకు దోచిపెట్టడమే కాంగ్రెస్ విధానమని అన్నారు . ఒకవైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెప్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అని అన్నారు. గ్రూప్ -1,2,3, హెచ్ .డబ్ల్యూ ఓ, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయని ,తరువాత శాంతియుతంగా ధర్నాలు , రాస్తారోకోలు, ఎం ఆర్ ఓ, కలెక్టర్ కార్యాలయల ముట్టడిలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. పృథ్వీ రాజ్ యాదవ్, తెలంగాణ విఠల్,సయ్యద్ ఇస్మాయిల్ గ తమ సంఘీభావాన్ని తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి -( ఎం ఆర్ పి ఎస్) గోవిందు నరేష్ మాదిగ ఎం ఆర్ పి ఎస్. రాష్ట్ర అధ్యక్షులు.

# అభ్యర్థులకు అలర్ట్ నేడే గ్రూప్-2 ఫలితాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11**

హైదరాబాద్: గ్రూప్-2 అభ్యర్థులకు అలర్ట్. నేడు గ్రూప్-2 పరీక్షా ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించనుంది. రాష్ట్రంలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి గత సంవత్సరం డిసెంబర్ 15, 16వ తేదీల్లో రాత పరీక్షలు జరిగాయి. దీనికి సంబంధించి ఇవాళ అభ్యర్థులకు మార్కులతో కూడిన జనరల్ ర్యాంకు లిస్టను టీజీపీఎస్సీ ప్రకటించనుంది. ఇప్పటికే టీజీపీఎస్సీ షెడ్యూల్ ప్రకటించింది. అలాగే 1363 గ్రూప్-3 పోస్టులకు సంబంధించి ఫలితాలను ఈ నెల 14న విడుదల చేయనుంది. మార్చి 17న హాస్టల్ వెల్ఫేర్, 19న ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఫలితాలను రిలీజ్ చేస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. అటు గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు నిన్న వెలువడ్డాయి. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు నిర్వహించిన పరీక్షలకు సంబంధించి ఫలితాలను టీజీపీఎస్సీ సోమవారం ప్రకటించింది. ఫలితాలను అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో తమ వ్యక్తిగత లాగిన్‌లో చూసుకోవచ్చు. ఈనెల 16 సాయంత్రం 5గంటల వరకు అభ్యర్థులు మార్కులను చూసుకోవచ్చని, డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ తెలిపింది. రీకౌంటింగ్‌కు 15 రోజుల గడువు ఉంటుంది. దీనికోసం ప్రతి పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

# హైదరాబాద్ హబ్సిగూడ లో తీవ్రవిశ్వాదం






**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 11**

ఇద్దరు పిల్లలను చంపి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న దంపతులు హైదరాబాద్ హబ్సి గూడ లో మృతులు చంద్రశేఖర్ రెడ్డి, భార్య కవిత, కూతురు శ్రీత రెడ్డి(9వ తరగతి), కుమారుడు విశ్వన్ రెడ్డి(5వ తరగతి)గా గుర్తింపు గతంలో నారాయణ కాలేజీలో లెక్చరర్ గా పని చేసిన మృతుడు చంద్రశేఖర్ రెడ్డి గత ఆరు నెలలుగా ఉద్యోగం లేక తీవ్ర ఇబ్బందులు ఆర్థిక ఇబ్బందులే కారణమని అనుమానం

# కిలోమీటర్ బ్రిడ్జితో తగ్గనున్న 90 కి.మీల దూరం

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 11 తెలంగాణ నుంచి తిరుపతికి వెళ్లేందుకు సీమలోని కర్నూల చుట్టూ తిరిగి వెళ్లాల్సి ఉంటుంది. అదేవిధంగా దూరం, పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు అంటున్నారు. అందుకోసం కర్నూలు జిల్లా కృష్ణానదిపై సోమశిల వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. కిలీమీటరు మేర నిర్మించతలపెట్టిన ఈ బ్రిడ్జితో తిరుపతికి-తెలంగాణకు సుమారుగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనున్నట్లు పలువురు వాహనదారులు అంటున్నారు.



# భావవ్యక్తీకరణ నైపుణ్యం విజయానికి సోపానం: ఏడీ హేమంత్ కుమార్

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట విద్యార్థికి చదువుతో పాటు చదివిన విషయాన్ని వ్యక్తం చేయడం అవసరం అని,భావవ్యక్తీకరణ నైపుణ్యం విజయానికి సోపానం అని స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జే.హేమంత్ కుమార్ అన్నారు. వ్యవసాయ మహిళా విద్యార్థులకు గోద్రెజ్ ఆగ్రో వెట్,పసిడి పంట ఫౌండేషన్ ఆద్వర్యంలో "ఇక్క" లెర్నింగ్ ఫౌండేషన్ సౌజన్యంతో రెండు రోజులు పాటు నిర్వహించి కెరీర్ ఓరియంటల్ ప్రోగ్రామ్ ముగిసింది. ఈ సందర్భంగా హేమంత్ కుమార విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం "ఇక్క" లెర్నింగ్ ఫౌండేషన్ కన్సల్టెంట్ ట్రైనీ లు బి.వెంకటరమణ,బి.ప్రవళిక, కో ఆర్డినేటర్ పి.సురేష్ లు విద్యార్థులకు స్వీయ పరిచయం,వ్యక్తిగత సమాచారం రూపొందించడం,సమూహ చర్చలు,ఇంటర్వ్యూలు కు సిద్దమవడం,లక్ష్యాలు నిర్దేశం,యోగ్యత పరీక్ష లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది ప్రొఫెసర్స్ రమేష్,టి.శ్రావణ్,ఐ.క్రిష్ణ తేజ్ లు పాల్గొన్నారు.

## శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందంటే?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 11

'పుష్ప 2' బెనిఫిట్ షో సమయంలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్ ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే 3 నెలలుగా చికిత్స కొనసాగుతున్నప్పటికీ నరాల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించలేదని వైద్యుల తెలిపారు. శ్రీతేజ్ కేవలం కళ్లు మాత్రమే తెరవగలుగుతున్నాడని.. ఎవరినీ గుర్తు పట్టడం లేదని పేర్కొన్నారు. ఎండోస్కోపిక్ గ్యాస్ట్రోస్టమీ ద్వారా ఆహారం అందిస్తున్నట్టు, అలాగే ఫిజియోథెరపీ కొనసాగిస్తున్నామని వెల్లడించారు.

## దారుణం పింఛను కోసం తండ్రిని గెంటేసిన పిల్లలు



హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ మార్చి 11

తెలంగాణ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులో సొంత పిల్లలు అమానుషానికి పాల్పడ్డారు. పిల్లల నారాయణ అనే రిటైర్డ్ టీచర్ తన పిల్లలు వేధిస్తున్నారని ప్రజావాణిలో ఆవేదన వ్యక్తం చేశారు. తన 16 ఎకరాల భూమిని అందరికీ సమానంగా పంచానని, ప్రస్తుతం పెన్షనుతో బ్రతుకుతున్నానని చెప్పారు. పెన్షన్ కోసం పిల్లలు వేధిస్తూ ఇంటినుంచి వెళ్లగొట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నానని, వారి వేధింపుల నుంచి కాపాడాలని కోరారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులకి వైయస్సార్సీపీ పార్టీ పదవులకు కొరకు దరఖాస్తులు అందజేత



కూర్మన్నపాలెం, నివాస్ న్యూస్, మార్చి 11

జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా నియోజకవర్గ 87 వార్డ్ పరిధిలో పలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవుల కోసం మాజీ మంత్రివర్యులు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అయినటువంటి గుడివాడ అమర్నాథ్ కి పార్టీ పదవుల కోసం దరఖాస్తు పత్రాలు ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ పార్టీ స్థాపించి నేటి వరకు కష్టపడిన ప్రతి కార్యకర్తలను గుర్తించుకొని వారికి పార్టీ పదవులు ఇస్తామని అలాగే నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి బలోపేత్తను కి యువత అన్ని వర్గాల నుంచి పార్టీకి సేవలు అందించే వారిని గుర్తించి వారికి పదవులు అందజేసే విషయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరామని అన్నారు అని జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైఎస్ఆర్సిపి సీనియర్ 87 వార్డు నాయకులు, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ముద్దపు మురళీమోహన్, మల్ల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్.పీ.ఓ తృతీయ వార్షికోత్సవం..

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : అశ్వారావుపేట ఫాం ఆయిల్ ఫెడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ తృతీయ వార్షికోత్సవం మంగళవారం మండలం లోని పాపిడి గూడెం లో అద్యక్షులు ఆళ్ళ నాగేశ్వరరావు అద్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి యాక్సెస్ జనరల్ మేనేజర్ ఎం సుబ్బారావు పాల్గొని గత కార్యక్రమాలను,భవిష్యత్ కార్యాచరణను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తుంబూరు మహేశ్వర రెడ్డి,కో ఆర్డినేటర్ దిలీప్,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కొక్కెరపాటి పుల్లయ్య,మద్ది నేని వెంకట్,తుమ్మ రాంబాబు లు పాల్గొన్నారు.

## 75వ కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యములో నెల్లి ముక్కు రామాలయ ప్రాంగణములో నిర్మించిన మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించిన గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు పల్లా శ్రీనివాస రావు

పెదగంట్యాడ, నివాస్ న్యూస్, మార్చి 11

సుమారు 30 లక్షల రూపాయలతో నెల్లి ముక్కు శ్రీ రామాలయ ప్రాంగణములో నిర్మించిన మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ను ఈ రోజు 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, వెంకట రమణా రెడ్డి .ఆధ్వర్యములో గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు చేతుల మీదుగా ప్రారంభం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దోమ్మేటి పెరుమాళ్,గ్రామ పెద్దలు,యువకులు పిట్ట గురునాథ్ రెడ్డి,పులి శ్రీరామ రెడ్డి, పులి రాము,యంపాడ ఆనంద రెడ్డి, అప్పన్న, గోవింద రెడ్డి,నామాల అర్జున్, కె. యన్. రెడ్డి, బస అప్పల రెడ్డి, శ్రీనివాస రెడ్డి, టీడీపీ నాయకులు ముసిరి



శ్రీనివాస రావు, సన్యాసమ్మ,సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి:రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్

నివాస్ న్యూస్ జూలూరుపాడు

టి ఎస్ టి టి ఎఫ్ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పలు పాఠశాలను సందర్శించి సభ్యత్వ నవోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ మాట్లాడుతూ... పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలని,కమిటీ నివేదిక ఇవ్వడానికి సిద్ధమైనప్పటికీ ఆ నివేదికను తీసుకోవడానికి ప్రభుత్వము సుముఖంగా లేకపోవడం దురదృష్టకరమని, ఆర్థికపరమైనటువంటి ఎటువంటి భారం పడకుండా ఈ ప్రభుత్వము చూసుకుంటుంది ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వంలోని భాగమే అని పెద్దలు గ్రహించాలనీ అన్నారు. ప్రభుత్వము వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకుని ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పి.ఆర్.సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే 5 డి ఎ లు వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బానోత్ శ్రీను నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్య








మోహన్ రాథోడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్,జిల్లా కార్యదర్శి నేతాజీ గారు ,మండల గౌరవ అధ్యక్షులు బాణోత్ కృష్ణా నాయక్,మండల అధ్యక్షులు గుగులోత్ సీతారాములు నాయక్,మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ హనుమా జాదవ్,మండల కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్,శ్రీను పాల్గొన్నారు.

## బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక




సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుద్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

## రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల వెంకటేష్ – అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.

ఇప్పటివరకు ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్, చిరంజీవి–అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు



ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.

వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ – కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

## ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!

ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా. తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను.ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి



ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను.అనిస్పష్టంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది.అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది.చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.

# నివాస్ న్యూస్ సినిమా

## బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.